## బి.ఏ. ప్రథమ సంవత్సరం 2020 - 21 విద్యా సంవత్సరమునకు మారిన సిలబస్ మరియు ప్రశ్నాపత్ర రచనా విధానము, మాదిరి ప్రశ్న పత్రము

### 1వ సెమిస్టరు - 3వ పేపరు

1) ధర్మవ్యాధోపాఖ్యానము, శ్రీ మహాభారతము అరణ్యపర్వము - పంచమా శ్వాసము 2 నుండి 145 వరకు - ఎఱ్ఱన
2) మేఘదూతము (గేయ కావ్యం) - పుట్టపర్తి నారాయణాచార్యులు

### ప్రశ్నాపత్ర రచనా విధానము

1) సమగ్ర వ్యాఖ్యకు ధర్మవ్యాధోపాఖ్యానము నుండి రెండు వృత్త పద్యములను ఇవ్వవలెను. వృత్త పద్యములలో మంచి భావము గల వానిని (ఉదాహరణకు 16, 57, 58, 62, 75, 92, 97, 111 పద్యములలో నుండి ఎంచుకోవచ్చును) ఇవ్వవలెను. **15 మార్కులు**
2) ఒక్కొక్క గ్రంథం నుండి 6 చొప్పున మొత్తం 12 సందర్భ వాక్యములను ఇవ్వవలెను. 6 వ్రాయవలెను. సుప్రసిద్ధములైన సందర్భ వాక్యములనే ఇవ్వవలెను. **6 X 5 = 30 మార్కులు**
3) ఒక్కొక్క గ్రంథం నుండి కథాభాగమునకు సంబంధించి ఒకటి, కవితా రీతులకు సంబంధించి ఒకటి రెండు వ్యాసములను ఇవ్వవలెను. ఒకటి వ్రాయవలెను. **2 X 15 = 30 మార్కులు**

### మాదిరి ప్రశ్న పత్రము

1) ఈ క్రింది వానిలో నొకదానికి సమగ్ర వ్యాఖ్య వ్రాయుడు. 1 × 15 = 15 మార్కులు

అ) నీ మగఁడంత యెక్కుడె? మనీషులు భూసురు లింత తక్కువే?
కోమలి! యేల యిట్లు గడుఁ గ్రొవ్వునఁ గానవు లోక వంద్యులన్?
భూమి సురేంద్రులన్ దివిజపుంగవుఁ డాదిగ భక్తిఁ గ్రొల్చుబో
నేమిట నొక్కొవారు గడు నెల్లిదమైరిటు నీకు నిచ్చటన్

ఆ) భూతహితంబుగాఁ బలుకు బొంకును సత్యఫలంబు నిచ్చు ద
ద్భూతభయాస్పదం బగు ప్రభూతపు సత్యము బొంకు నట్ల ప్రా
ణాతురుఁడైనచోఁ బరిణయంబునయందును బల్కు బొంకు స
త్యాతిశయంబ యండ్రు మహితాత్మక । యిట్టివి ధర్మసూక్ష్మముల్

2) ఈ క్రింది వానిలో ఆరింటికి సందర్భసహిత వ్యాఖ్య వ్రాయుడు. 6 × 5 = 30 మార్కులు

అ) కొఱవి గొని వెట్టినే తలఁగోఁకి కొనఁగ
ఆ) బుద్ధి దద్దయు దుఃఖంబు వొందె నిపుడు
ఇ) సైరణ వలయు నఖిలభావములందున్
ఈ) తన కాపద యైనచోట దైవము దూఱున్
ఉ) దుర్లభము సూవె యన్యపథములన్
ఊ) అట్టివాఁడ సూవె ధర్మాత్ముండు వసుధ మీఁద
ఋ) ననుగూర్చి యెంతగా నవసెనో
ౠ) బోధ సేసిన యట్టి బుద్ధుఁడే మయ్యెనో
ఎ) తన యురము జీల్చి రక్తంబులే ద్రాపునో
ఏ) పుల్లరికి జగిగెనట పోరు

ఒ) కానిమ్ము భిన్నరుచి లోకమ్ము

ఓ) వినిపించు నాకోట వీర విక్రమ భేరి

3) అ) ధర్మవ్యాధుడు కౌశికునకు బోధించిన అహింసా స్వరూపమును వివరింపుడు. 1 × 15 = 15 మార్కులు

లేదా

ఆ) ధర్మవ్యాధుడు కౌశికునకు బోధించిన బ్రహ్మవిద్యా జ్ఞానాన్ని తెల్పండి.

4) అ) పుట్టపర్తి వారి 'మేఘదూతము'లో ఆంధ్రరాష్ట్రాన్ని ఆరాధించిన విధమును తెల్పండి.

1 × 15 = 15 మార్కులు

లేదా

ఆ) పుట్టపర్తి వారి 'మేఘదూతము' లోని ప్రత్యేకతను వివరింపుడు.

# బి.ఏ. ప్రథమ సంవత్సరం 2020 - 21 విద్యా సంవత్సరమునకు మారిన సిలబస్ మరియు ప్రశ్నాపత్ర రచనా విధానము, మాదిరి ప్రశ్న పత్రము

## 2వ సెమిష్టరు - 3వ పేపరు

---

1) గజేంద్ర మోక్షం, ఆంధ్రమహాభాగవతము - అష్టమస్కంధము 17 నుండి 137 వరకు - పోతన
2) నర్తనశాల నాటకము - విశ్వనాథ సత్యనారాయణ

### ప్రశ్నాపత్ర రచనా విధానము

1) సమగ్ర వ్యాఖ్యకు 'గజేంద్ర మోక్షం' నుండి సుప్రసిద్ధమైన రెండు వృత్త పద్యములను ఇవ్వవలెను. ఒకటి వ్రాయవలెను.
**1X 15 = 15 మార్కులు**

2) ఒక్కొక్క గ్రంథం నుండి 6 చొప్పున మొత్తం 12 సందర్భ వాక్యములను ఇవ్వవలెను. 6 వ్రాయవలెను. సుప్రసిద్ధములైన సందర్భ వాక్యములనే ఇవ్వవలెను. **6 X 5 = 30 మార్కులు**

3) 'గజేంద్ర మోక్షం' నుండి కథాభాగమునకు సంబంధించి ఒకటి, కవితా రీతులకు సంబంధించి ఒకటి, రెండు వ్యాసములను ఇవ్వవలెను. ఒకటి వ్రాయవలెను. **1 X 15 = 15 మార్కులు**

4) 'నర్తనశాల' నుండి నామ సామంజస్యము, కవిగావించిన మార్పులు, చేర్పుల ఔచిత్యము, అంక కథలు మొదలైన వాటి నుండి ఒకటి, పాత్ర చిత్రణము (కీచకుడు, ద్రౌపది, వలలుడు) నుండి ఒకటి చొప్పున రెండు ప్రశ్నలను ఇవ్వవలెను. ఒకటి వ్రాయవలెను. **1 X 15 = 15 మార్కులు**

### మాదిరి ప్రశ్నపత్రము

1) ఈ క్రింది వానిలో నొకదానికి సమగ్ర వ్యాఖ్య వ్రాయుడు. 1 × 15 = 15 మార్కులు

అ) ఎవ్వనిచే జనించు జగమెవ్వనిలోపల నుండు లీనమై
యెవ్వనియందు డిందుఁ బరమేశ్వరుఁడెవ్వఁడు మూలకారణం
బెవ్వఁ డనాది మధ్య లయుఁడెవ్వఁడు సర్వముఁ దానయైన వాఁ
డెవ్వఁడు వాని నాత్మభవు నీశ్వరునే శరణంబు వేఁడెదన్

ఆ) లావొక్కింతయు లేదు, ధైర్యము విలోలంబయ్యె, బ్రాణంబులున్
ఠావుల్ దప్పెను, మూర్ఛవచ్చెఁ దనువున్ డస్సెన్, శ్రమంబయ్యెడిన్
నీవేతప్ప నితఃపరంబెఱుగ, మన్నింపదగున్ దీనునిన్
రావే యీశ్వర! కావవే వరద! సంరక్షింపు భద్రాత్మకా!

2) ఈ క్రింది వానిలో ఆరింటికి సందర్భసహిత వ్యాఖ్య వ్రాయుడు. 6 × 5 = 30 మార్కులు

అ) భయం బెట్లోకదే యీశ్వరా!
ఆ) పాహి పాహి యనఁ గుయ్యాలించి సంరంభియై
ఇ) చక్రాయుధుఁడేఁడి చూపుఁడని ధిక్కారించిరో దుర్జనుల్
ఈ) ఏకాకృతి వెలుఁగు నతనినే సేవింతున్
ఉ) కలఁడు గలండనెడువాఁడు గలఁడో లేఁడో
ఊ) అడుగిడదు జడిమ నడుగిడు నెడలన్
ఋ) కాషాయి వస్త్రములు కల్మషము దాచగలవు
ౠ) స్త్రీ చిత్తము పురుషుని భాగ్యము

ఎ) రాజ్యమింత యరక్షితముగ నుండరాదు

ఏ) పరాంగనా రతి పాపహేతువు

ఐ) వెదుకఁబోయిన తీగె కాలికిఁ దగిలినది

ఒ) కాలమువలెఁ దఱుముకొని వచ్చితివి

3) అ) మకరి బారిన పడిన గజేంద్రుడు విష్ణుమూర్తిని శరణు వేడిన విధమును వివరింపుడు.

1 × 15 = 15 మార్కులు

లేదా

ఆ) 'గజేంద్ర మోక్షం' ఆధారంగా పోతన కవితారీతులను తెల్పండి.

4) అ) 'నర్తనశాల' నామ సామంజస్యమును వివరింపుడు. 1 × 15 = 15 మార్కులు

లేదా

ఆ) సైరంధ్రి పాత్ర గుణశీలములను తెల్పండి.

## బి.ఏ. ద్వితీయ సంవత్సరం 2020 - 21 విద్యా సంవత్సరమునకు మారిన సిలబస్ మరియు ప్రశ్నాపత్ర రచనా విధానము, మాదిరి ప్రశ్న పత్రము

### 3వ సెమిష్టరు - 3వ పేపరు

---

1) నిగమశర్మోపాఖ్యానము, పాండురంగ మహాత్మ్యము తృతీయాశ్వాసము 1 నుండి 122 వరకు - తెనాలి రామకృష్ణుడు.
2) అమృతం కురిసిన రాత్రి (కవితా సంపుటి నుండి ఎంపిక చేసిన కవితలు) - దేవరకొండ బాలగంగాధర తిలక్. (నా కవిత్వం, మేగ్న కార్టా, ముసలివాడు, సైనికుడి ఉత్తరం, ఆర్తగీతం, తపాలా బంట్రోతు, ప్రార్థన, నవత-కవిత).

### ప్రశ్నాపత్ర రచనా విధానము

1) సమగ్ర వ్యాఖ్యకు 'నిగమశర్మోపాఖ్యానము' నుండి రెండు వృత్త పద్యములను ఇవ్వవలెను. **1X 15 = 15 మార్కులు**
2) ఒక్కొక్క గ్రంథం నుండి 6 చొప్పున మొత్తం 12 సందర్భ వాక్యములను ఇవ్వవలెను. 6 వ్రాయవలెను. సుప్రసిద్ధములైన సందర్భ వాక్యములనే ఇవ్వవలెను. **6 X 5 = 30 మార్కులు**
3) 'నిగమశర్మోపాఖ్యానము' నుండి కథాభాగమునకు సంబంధించి ఒకటి, కవితా రీతులకు సంబంధించి ఒకటి, రెండు వ్యాసములను ఇవ్వవలెను. ఒకటి వ్రాయవలెను. **1 X 15 = 15 మార్కులు**
4) 'అమృతం కురిసిన రాత్రి' కవితా సంకలనం నుండి ఎంపిక చేసిన కవితలలో రెండింటిని గురించిన వ్యాసములను ఇవ్వవలెను. ఒకటి వ్రాయవలెను. **1 X 15 = 15 మార్కులు**

### మాదిరి ప్రశ్నపత్రము

1) ఈ క్రింది వానిలో నొకదానికి సమగ్ర వ్యాఖ్య వ్రాయుడు. 1 × 15 = 15 మార్కులు

అ) ప్రారంభించిన వేద పాఠమునకున్ బ్రత్యూహమౌనంచునో
యేరా తమ్ముడ! నన్నుఁ జూడఁ జనుదే, వెన్నాళ్ళనోయుండి చ
క్షూ రాజీవయుగంబు వాచె నినుఁగన్గోకున్కి మీ బావయున్
నీరాకల్ మదిఁగోరుఁ జంద్రుపొడుపున్ నీరాకరంబున్ బలెన్

ఆ) పుత్రులు లేరె యెవ్వరికి భూమి? మదన్వయ వర్ధనుల్ భవత్
పుత్రులవంటివారు మును పుట్టరుగాక! తదాస్యకాంతి, తత
ద్గాత్రవివృద్ధి, తద్భుజయుగస్ఫురణంబు, తదుక్తిలక్ష్మి, త
న్నేత్రసరోజపత్ర రమణీయుత చూపఁటఁ జొక్కఁ జేయవే!

2) ఈ క్రింది వానిలో ఆరింటికి సందర్భసహిత వ్యాఖ్య వ్రాయుడు. 6 × 5 = 30 మార్కులు

అ) పద్మకర్ణిక కొలువున్న పద్మ వోలె
ఆ) సాలగ్రామఖనిన్ జనించునె కదా! జాత్యల్ప పాషాణముల్
ఇ) వారకాంతలఁ దడవిన వచ్చుఁ గీడు
ఈ) తేనె పూసిన కత్తి ధాత్రీసురుండు
ఉ) ఉవిదలకు బుద్ధి పెడతలనుండుఁ గాదె
ఊ) కులధ్వంసంబు నీ కర్జమే
ఋ) నా అక్షరాలు వెన్నెలలో ఆడుకునే అందమైన ఆడపిల్లలు
ౠ)మాకు కరుణ చిగురు తురాయి
ఎ) ఈ నాగరికతారణ్యవాసం భరించలేను

ఏ) అదృష్టార్థ్యం మీద నీ గమనం

ఐ) కాంతి జలపాతాన్ని చూపించు

ఒ) కవిత్వం ఒక అల్కెమీ

3) అ) నిగమశర్మ పాత్ర చిత్రణ చేయుడు. 1 × 15 = 15 మార్కులు

లేదా

ఆ) 'తెలుగు నుడికారాల కూర్పులో రామకృష్ణునిది అందెవేసిన చేయి' - సమర్థింపుడు.

4) అ) 'తపాలా బంట్రోతు' గొప్పతనాన్ని కవి చిత్రించిన తీరును వివరింపుడు. 1 × 15 = 15 మార్కులు

లేదా

ఆ) 'నవత - కవిత' ఆధారంగా కవిత్వం ఎలా ఉండాలని తిలక్ భావించాడో తెల్పండి.

## బి.ఏ. ద్వితీయ సంవత్సరం 2020 - 21 విద్యా సంవత్సరమునకు మారిన సిలబస్ మరియు ప్రశ్నాపత్ర రచనా విధానము, మాదిరి ప్రశ్న పత్రము

### 4వ సెమిష్టరు - 3వ పేపరు

---

1) నత్కీరుని వృత్తాంతము, శ్రీకాళహస్తి మాహాత్మ్యము - తృతీయా శ్వాసము 131 నుండి 221 పద్యము వరకు - ధూర్జటి.
2) పిరదౌసి పూర్తిగా - గుఱ్ఱం జాషువా.

### ప్రశ్నాపత్ర రచనా విధానము

1) సమగ్ర వ్యాఖ్యకు శ్రీకాళహస్తి మాహాత్మ్యము నుండి సుప్రసిద్ధమైన రెండు వృత్త పద్యములను ఇవ్వవలెను. ఒకటి వ్రాయవలెను. **1X 15 = 15 మార్కులు**
2) ఒక్కొక్క గ్రంథం నుండి 6 చొప్పున మొత్తం 12 సందర్భ వాక్యములను ఇవ్వవలెను. 6 వ్రాయవలెను. సుప్రసిద్ధములైన సందర్భ వాక్యములనే ఇవ్వవలెను. **6 X 5 = 30 మార్కులు**
3) శ్రీకాళహస్తి మాహాత్మ్యము నుండి కథాభాగమునకు సంబంధించి ఒకటి, కవితా రీతులకు సంబంధించి ఒకటి చొప్పున రెండు వ్యాసములను ఇవ్వవలెను. ఒకటి వ్రాయవలెను. **1 X 15 = 15 మార్కులు**
4) పిరదౌసి నుండి కథాంశమునకు సంబంధించిన ఒకటి, కవితా రీతులకు సంబంధించి ఒకటి చొప్పున రెండు ప్రశ్నలను ఇవ్వవలెను. ఒకటి వ్రాయవలెను. **1 X 15 = 15 మార్కులు**

### మాదిరి ప్రశ్న పత్రము

1) ఈ క్రింది వానిలో నొకదానికి సమగ్ర వ్యాఖ్య వ్రాయుడు. 1 × 15 = 15 మార్కులు

అ) అడిగిన దిచ్చు నర్థులకు నాప్తుల కిచ్చు మనంబుఁ గూటమిం
బడఁతుల కిచ్చు సౌఖ్యములు బంధుజనంబుల కిచ్చు సంపదల్
పుడమి సమస్త జాతులకు బొంకమి నుత్సవ మిచ్చు శత్రులన్
బొడ వడఁగించి సాధుజనపుంగవకోటికి నిచ్చు వేడుకల్

ఆ) ఈ కవితాభిమానము వహించితి నేటికి? శంఖ పీఠిపై
నీ కవు లున్నయట్లు వసియింపక దేవునితోడ నేల చా
ర్వాక మొనర్చితిం? గడుభరంబగు కుష్ఠరుజా విషాదమే
నే కరణిం ధరింతు? నిఁక నెన్నఁడు చూచెద వెండిగుబ్బలిన్?

2) ఈ క్రింది వానిలో ఆరింటికి సందర్భసహిత వ్యాఖ్య వ్రాయుడు. 6 × 5 = 30 మార్కులు

అ) వనితల వైభవము బొగడ వశమే వసుధన్
ఆ) పరవిద్యాధీనత భూపాల సభలఁ దేజము గలదే!
ఇ) పద్యంబు దప్పు గాదన వశమే?
ఈ) హరుని వాక్యంబు శక్యమే పరిహరింప
ఉ) ఈశ్వరుఁడేమి సేయునో
ఊ) ననుం గరుణఁ జూడవే సుఖినగుదున్
ఋ) కవినిఁ కన్నతల్లి గర్భంబు ధన్యంబు
ౠ) సత్యవాక్యం బెవండుల్లంఘింపఁడొ వాడెపో నరుఁడు

ఎ) వనధి నమ ్రమింగ నోరు విచ్చినది తుదకు

ఏ) యెట్లు తీర్చుకొందు నీ ఋణంబు

ఐ) వేగుజామున నూసరవెల్లి వోలె

ఒ) తెగడి నైరాశ్యమున ముంచి తేల్చవలెనో?

3) అ) నత్కీరుని వృత్తాంతమును వివరింపుడు. 1 × 15 = 15 మార్కులు

లేదా

ఆ) ధూర్జటి కవితా రీతులు

4) అ) పిరదౌసి లేఖ సారాంశమును, తత్ఫలితమును వ్రాయుడు. 1 × 15 = 15 మార్కులు

లేదా

ఆ) 'పిరదౌసి' లోని రెండవ అశ్వాసము ఆధారంగా జాషువా వర్ణనా నైపుణ్యమును వివరింపుడు.

# బి.ఏ. ద్వితీయ సంవత్సరం 2020 - 21 విద్యా సంవత్సరమునకు మారిన సిలబస్ మరియు ప్రశ్నాపత్ర రచనా విధానము, మాదిరి ప్రశ్న పత్రము

## 3వ సెమిష్టరు – 4వ పేపరు

| | | |
|---|---|---|
| బాల వ్యాకరణము | - | క్రియా పరిచ్ఛేదము 1 నుండి 60 సూత్రములు |
| ప్రౌఢ వ్యాకరణము | - | క్రియాపరిచ్ఛేదము 1 - 35 సూత్రములు పూర్తిగా |
| కావ్యాలంకార సంగ్రహము | - | తృతీయాశ్వాసము 1 - 96 పద్యములు<br>రసలక్షణము, స్థాయి భావములు, నుండి సంచారి భావములు వరకు పూర్తిగా |

## ప్రశ్నాపత్ర రచనా విధానము

I. వ్యాఖ్యాన సూత్రములు - బాల ప్రౌఢ వ్యాకరణముల రెండిటి నుండి ఒక్కొక్క దాని నుండి నాలుగు మొత్తం ఎనిమిది సూత్రములను ఇవ్వవలెను. **4 X 5 = 20 మార్కులు**

II. రూప సాధనకు మొత్తం పది రూపములను రెండు పరిచ్ఛేదముల నుండి ఒక్కొక్క పరిచ్ఛేదం నుండి 5 చొప్పున రెండు, మొత్తం 10 రూపములను ఇవ్వవలెను. **5 X 4 = 20 మార్కులు**

III. లఘు వ్యాఖ్యలకు బాల ప్రౌఢ వ్యాకరణముల నుండి మొత్తం 10 ఇవ్వవలెను. 5 వ్రాయవలెను.

**5 X 2 = 10 మార్కులు**

IV. కావ్యాలంకార సంగ్రహము నుండి పది అంశములను ఇవ్వవలెను. **5 X 3 = 15 మార్కులు**

V. కావ్యాలంకార సంగ్రహము నుండి రెండు వ్యాసరూప ప్రశ్నలను ఇవ్వవలెను. **1 X10 = 10 మార్కులు**

## మాదిరి ప్రశ్నపత్రము

I. ఈ క్రింది నాల్గింటికి సమగ్ర వ్యాఖ్య వ్రాయండి 4 × 5 = 20 మార్కులు

అ) భూతంబునం దిగాగమంబగు

ఆ) లిడ్లాట్టుల వకారంబునకు లోపంబు విభాషనగు

ఇ) తృవర్ణ కార్ధంబునం దెడి యెడు వన్నియలగు

ఈ) కొను ధాతువు పరంబగునపుడు డిగాగమంబు బహుళంబుగానగు

ఉ) వ్యతిరేక క్రియయర్ధ త్రయబోధకంబగు

ఊ) భావంబునం దనుప్రయుక్తంబగు కొనుటకుం గోలు విభాషనగు

ఋ) ఒక్కొకచో భూతార్థ కాసమాపక క్రియ హేత్వర్థకంబునగు

ౠ) అయి కా నవ్యయంబులు స్వయమర్థకంబు లగు

II. క్రింది వానిలో ఐదు రూపములను సాధించుము. 5 × 4 = 20 మార్కులు

అ) తిట్టక ఆ) ప్రహరించువాడు ఇ) చేసిరి

ఈ) అన్నును ఉ) వినుట ఊ) చెల్లునటమ్మ

ఋ) గర్జింపుము ౠ) ప్రోవఁగదన్న ఎ) లేఁత కదమ్మ

ఏ) చనుదెమ్ము

**III.** క్రింది వానిలో ఐదింటికి లఘు వ్యాఖ్యలను వ్రాయండి. 5 × 2 = 10 మార్కులు

ఎ) భావ లక్షణము బి) శబ్ద పల్లవము సి) శత్రర్థము డి) సంప్రార్థనము
ఇ) చేదర్థము ఎఫ్) క్త్వార్థము జి) అన్నంత క్రియ హెచ్) ముజ్జ ఐ) ప్రేరణార్థకము
జె) స్వయమర్థకము

**IV.** ఐదు అంశములను సోదాహరణముగా వివరించండి. 5 × 3 = 15 మార్కులు

ఎ) ఉత్సాహము బి) విస్మయము సి) గ్లాని డి) త్రప ఇ) వైస్వర్యము
ఎఫ్) విభావము జి) శమము హెచ్) ధృతి ఐ) హాసము జె) స్మృతి

**V.** ఈ క్రింది ప్రశ్నకు వ్యాసరూప సమాధానము వ్రాయండి. 1 × 10 = 10 మార్కులు

ఎ) విభావ స్వరూపాన్ని వివరించండి.

లేదా

బి) సాత్త్విక భావ లక్షణమును పేర్కొని స్తంభ, వైస్వర్య, కంపములకు లక్ష్యలక్షణ సమన్వయము చేయండి.

# బి.ఏ. ద్వితీయ సంవత్సరం 2020 - 21 విద్యా సంవత్సరమునకు మారిన సిలబస్ మరియు ప్రశ్నాపత్ర రచనా విధానము, మాదిరి ప్రశ్న పత్రము

## 4వ సెమిష్టరు - 4వ పేపరు

| | | |
|---|---|---|
| బాల వ్యాకరణము | - | క్రియా పరిచ్ఛేదము 61 నుండి 124 సూత్రము వరకు, కృదంత ప్రకీర్ణపరిచ్ఛేదములు పూర్తిగా. |
| ప్రౌఢ వ్యాకరణము | - | కృదంత, వాక్య, ముక్తలక్షణ వివేచన పరిచ్ఛేదములు పూర్తిగా. |
| కావ్యాలంకార సంగ్రహము | - | తృతీయాశ్వాసములో 97 నుండి 162వ పద్యము వరకు శృంగార చేష్టలు, శృంగారావస్థలు, రసాభాసాదాలు, శృంగార రసభేదాలు, నవరససంకరము, రసాధి దేవతలు వరకు. |

## ప్రశ్నాపత్ర రచనా విధానము

I. వ్యాఖ్యాన సూత్రములు - బాల ప్రౌఢ వ్యాకరణముల రెండిటి నుండి ఒక్కొక్క దాని నుండి నాలుగు మొత్తం ఎనిమిది సూత్రములను ఇవ్వవలెను. **4 X 5 = 20 మార్కులు**

II. రూప సాధనకు మొత్తం పది రూపములను రెండు పరిచ్ఛేదముల నుండి ఒక్కొక్క పరిచ్ఛేదం నుండి 5 చొప్పున రెండు, మొత్తం 10 రూపములను ఇవ్వవలెను. **5 X 4 = 20 మార్కులు**

III. బాల వ్యాకరణము నుండి ఒకటి, ప్రౌఢ వ్యాకరణము నుండి ఒక్కొక్కటి చొప్పున రెండు ప్రశ్నలను ఇవ్వవలెను. **2 X 10 = 20 మార్కులు**

IV. కావ్యాలంకార సంగ్రహము నుండి పది అంశములను ఇవ్వవలెను. **5 X 3 = 15 మార్కులు**

V. కావ్యాలంకార సంగ్రహము నుండి రెండు వ్యాసరూప ప్రశ్నలను ఇవ్వవలెను. **1 X10 = 10 మార్కులు**

## మాదిరి ప్రశ్న పత్రము

I. ఈ క్రింది వానిలో నాల్గింటికి సమగ్ర వ్యాఖ్య వ్రాయండి 4 × 5 = 20 మార్కులు

అ) ఇచ్చునకు సర్వంబున కీయగు

ఆ) అట్లు పుగాగమంబును మన్వాదుల కగు

ఇ) ఇమి వర్ణకంబు కలుగ్వాదుల కగు

ఈ) జూదాదుల దాకు జకారంబు విభాషనగు

ఉ) కాచు వీచులకు వలి వర్ణకంబగు

ఊ) క్రియాన్వయ వాక్యంబులు కొన్ని వ్యంగ్యార్థ ద్యోతకంబులగు

ఋ) కొన్ని యెడలఁ దదాదులు విశేషణంబు లధ్యాహార్యంబులగు

ౠ) కొన్ని యెడల వాక్యంబు వాక్యంతర గర్భంబునగు

II. క్రింది వానిలో ఐదింటికి రూపసాధన చేయండి. 5 × 4 = 20 మార్కులు

ఎ) చంపించు బి) పాట సి) మనువు డి) ఒయారము ఇ) తంగెడు

ఎఫ్) నొప్పి జి) కాఁపురము హెచ్) ఎగుమతి ఐ) నన్ను జూచి నగరె జె) ఉయ్యేల

**III.** వాక్య భేదములను ప్రౌఢ వ్యాకర్త మతము ననుసరించి వ్రాయండి. 1 × 10 = 10 మార్కులు

**లేదా**

బాల వ్యాకర్త మతము ననుసరించి సంస్కృతక్రియలు తెలుగున వచ్చు విధమును వ్రాయండి.

**IV.** ఐదు అంశములను సోదాహరణముగా వ్రాయండి. 5 × 3 = 15 మార్కులు

| | | | | |
|---|---|---|---|---|
| ఎ) హేల | బి) మాధుర్యము | సి) అరతి | డి) గుణవినుతి | ఇ) ధన్యత |
| ఎఫ్) కిలికించితము | జి) విభ్రమము | హెచ్) హసితము | ఐ) బిబ్బోకము | జె) రసాభాసము |

**V.** ఈ క్రింది ప్రశ్నకు వ్యాసరూప సమాధానము వ్రాయండి. 1 × 10 = 10 మార్కులు

ఎ) విప్రలంభ శృంగార భేదాలను వివరించండి.

బి) శృంగార అవస్థలను పేర్కొని ధైర్య, లీలా, బిబ్బోకములకు మూడింటికి లక్ష్య లక్షణ సమన్వయము చేయండి.

## బి.ఏ. ప్రథమ సంవత్సరం 2020 - 21 విద్యా సంవత్సరమునకు సిలబస్ మరియు ప్రశ్నాపత్ర రచనా విధానము, మాదిరి ప్రశ్న పత్రము

### 1 వ సెమిస్టరు - 4వ పేపరు

1. బాల వ్యాకరణము - కారక, సమాస, తద్ధిత పరిచ్ఛేదములు
2. కావ్యాలంకార సంగ్రహము - ప్రథమాశ్వాసం 146వ పద్యం నుండి చివరి వరకు మరియు ద్వితీయాశ్వాసం 51వ పద్యం వరకు

### ప్రశ్నాపత్ర రచనా విధానము

I. వ్యాఖ్యాన సూత్రములు - బాల వ్యాకరణము నుండి ఎనిమిది సూత్రములను ఇవ్వవలెను. నాల్గింటికి వ్యాఖ్యానము వ్రాయమనవలెను. **4 X 5 = 20 మార్కులు**

II. బాల వ్యాకరణము నుండి మొత్తం పది రూపములను ఇచ్చి ఐదింటికి రూప సాధన చేయమనవలెను. **5 X 4 = 20 మార్కులు**

III. బాల వ్యాకరణము నుండి పది సంజ్ఞలను ఇచ్చి ఐదింటిని వివరించమనవలెను. **5 X 2 = 10 మార్కులు**

IV. కావ్యాలంకార సంగ్రహము నుండి పది అంశములను ఇవ్వవలెను. **5 X 3 = 15 మార్కులు**

V. కావ్యాలంకార సంగ్రహము నుండి రెండు వ్యాసరూప ప్రశ్నలను ఇవ్వవలెను. **1 X10 = 10 మార్కులు**

### మాదిరి ప్రశ్న పత్రము

1.ఈ క్రింది వానిలో నాలుగు సూత్రాలను వ్యాఖ్యానించండి. 4 × 5 = 20 మార్కులు

ఎ) చేత వర్ణకంబు కర్తకగు

బి) ఉపయోగంబునం దాఖ్యాతకుం దోడ వర్ణకంబగు

సి) శేషషష్ఠికి యొక్కయు నగు

డి) ఉదంత జడంబు తృతీయకు నవర్ణకంబగు

ఇ) స్త్రీ సమఘటితంబ యొకానొకండు బహువ్రీహి చూపట్టెడు

ఎఫ్) ద్విగువున కేకవచనంబు ప్రాయికంబుగా నగు మిశ్రంబునకుఁ గాదు

జి) అరమరాదులకు స్వార్థంబునందిక వర్ణకంబగు

హెచ్) మానార్థంబున కేకత్వంబునం దేఁడువర్ణకంబగు.

2. ఈ క్రింది వానిలో ఐదు రూపాలను సాధించండి. 5 × 4 = 20 మార్కులు

| | |
|---|---|
| ఎ) వనము నుండి వచ్చె | బి) రాముని యొక్క గుణములు |
| సి) మాటలు పెక్కేల | డి) ఓ చిన్నదాన |
| ఇ) నాదునేరిమి | ఎఫ్) అక్కన్య |
| జి) నాపఁచేను | హెచ్) కడలి |
| ఐ) జాలరి | జె) తూమేఁడు |

3. ఐదు సంజ్ఞలను వివరించండి. 5 × 2 = 10 మార్కులు

ఎ) ఉపయోగము బి) అధికరణము సి) నిర్ధారణము

డి) స్త్రీసమము ఇ) ధాతుజ విశేషణములు ఎఫ్) తత్పురుషము

జి) మానార్థము హెచ్) మతుబర్థము ఐ) త్వార్థము జె) కర్మధారయము

4. ఈ క్రింది అంశములను సోదాహరణంగా వివరించండి. 5 × 3 = 15 మార్కులు

ఎ) ఉజ్జ్వలత బి) ఔదార్యము సి) ఆర్తావనత్వము డి) భూభరణము

ఇ) స్వీయ ఎఫ్) సామాన్య జి) ధీరశాంతుడు హెచ్) ముగ్ధ

ఐ) కులీనత జె) ధీరోదాత్తుడు

5. ఈ క్రింది ప్రశ్నకు వ్యాసరూప సమాధానం రాయండి. 1 × 10 = 10 మార్కులు

ఎ) నాయక లక్షణములు వ్రాయండి.

లేదా

బి) శృంగార నాయక లక్షణములు వ్రాయండి.

## బి.ఏ. ప్రథమ సంవత్సరం 2020 - 21 విద్యా సంవత్సరమునకు సిలబస్ మరియు ప్రశ్నాపత్ర రచనా విధానము, మాదిరి ప్రశ్న పత్రము

### 2వ సెమిష్టరు - 4వ పేపరు

1. ప్రౌఢ వ్యాకరణము - కారక, సమాస, తద్ధిత పరిచ్ఛేదములు
2. కావ్యాలంకార సంగ్రహము - ద్వితీయాశ్వాసం (113వ పద్యం నుండి 245వ పద్యం వరకు - ధ్వని భేదము తప్ప)

### ప్రశ్నాపత్ర రచనా విధానము

I. వ్యాఖ్యాన సూత్రములు - ప్రౌఢ వ్యాకరణము నుండి ఎనిమిది సూత్రములను ఇవ్వవలెను. నాల్గింటికి వ్యాఖ్యానము వ్రాయమనవలెను. **4 X 5 = 20 మార్కులు**

II. ప్రౌఢ వ్యాకరణము నుండి మొత్తం పది రూపములను ఇచ్చి ఐదింటికి రూప సాధన చేయమనవలెను. **5 X 4 = 20 మార్కులు**

III. ప్రౌఢ వ్యాకరణము నుండి రెండు ప్రశ్నలను ఇచ్చి ఒక దానికి సమాధానము వ్రాయమనవలెను. **1 X 10 = 10 మార్కులు**

IV. కావ్యాలంకార సంగ్రహము నుండి పది అంశములను ఇవ్వవలెను. **5 X 3 = 15 మార్కులు**

V. కావ్యాలంకార సంగ్రహము నుండి రెండు వ్యాసరూప ప్రశ్నలను ఇవ్వవలెను. **1 X10 = 10 మార్కులు**

### మాదిరి ప్రశ్న పత్రము

1. ఈ క్రింది సూత్రాలలో నాల్గింటిని వ్యాఖ్యానించండి. 4 × 5 = 20 మార్కులు

ఎ) ఒకానొకచోఁ దోడకుఁ బ్రత్యేక ప్రయోగంబునుం జూపట్టెడి.

బి) చతుర్థికిం బొంటె వర్ణకంబునగు

సి) కొన్నియెడల నజడంబు ద్వితీయకును బ్రథమ కానంబడియెడి

డి) ఇటఁ బూర్వపదంబు సత్యంబున కిత్వంబు బహుళంబుగనగు.

ఇ) ముయ్యేడ్వాదులందు హ్రస్వద్విత్వంబులు నిత్యంబులు

ఎఫ్) కఱకంఠుఁడు బహువ్రీహి

జి) తనవర్ణకంబు పరంబగునపుడు తచ్ఛబ్దార్థకమునకు లోపంబు విభాషనగు

హెచ్) వెల్ల కడి వర్ణకంబు స్వార్థంబునం దగు

2. ఈ క్రింది వానిలో ఐదు రూపాలను సాధించండి. 5 × 4 = 20 మార్కులు

ఎ) ప్రాణముతోడుట　బి) పొలమున కేగెను　సి) ఇండ్లిండ్లకు　డి) పదునొకండు

ఇ) ముప్పది　ఎఫ్) కమ్మఁదేనె　జి) అందాఁక　హెచ్) చెంచిత

ఐ) ఇంపితము　జె) వాఁపిరి

3. ఈ క్రింది వాటిలొ ఒకదానికి సమాధానం రాయండి. 1 × 10 = 10 మార్కులు

ఎ) ప్రౌఢ వ్యాకరణం సమాసపరిచ్ఛేదంలోని సంఖ్యా వాచక శబ్దాలను పేర్కొనండి.

లేదా

బి) ప్రౌఢ వ్యాకరణంలోని కారక పరిచ్ఛేదంలోని కారక ప్రత్యయాలు గురించి రాయండి.

4.ఈ క్రింది వాటిలో ఐదు అంశాలను వివరించండి 5 × 3 = 15 మార్కులు

ఎ) దక్షిణుడు బి) శఠుడు సి) స్వీయ డి) ముగ్ధ

ఇ) అభిసారిక ఎఫ్) ఖండిత జి) ఆరభటి హెచ్) సాత్త్వతి

ఐ) వైదర్భి జె) కదళీపాకము

5. ఈ క్రింది వానిలో ఒకదానికి వ్యాస రూప సమాధానం రాయండి 1 × 10 = 10 మార్కులు

ఎ) అష్టవిధ నాయికలను గురించి వివరించండి.

లేదా

బి) వివిధ ఆలంకారికుల మతాన్ని బట్టి కావ్య స్వరూపాన్ని వివరించండి.